TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 12 శుక్రవారం, ఫిబ్రవరి 06, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# రాజకీయాల్లో డబ్బుతో కాదు
# నమ్మకంతో గెలుస్తాం

**కరీంనగర్, ఫిబ్రవరి 05:** రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం



చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## వార్డులు బరిలో 12,993 మంది
## మున్సిపల్ పోరు రసవత్తరం



**హైదరాబాద్ :** 2026 మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య తేలింది. ఆ వెంటనే ప్రచారం షురూ అయింది. ఈ మేరకు రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లోని వార్డుల్లో, 7 కార్పొరేషన్ల డివిజన్ల పరిధిలో 12,993 మంది పోటీలో నిలిచారు. ఆయా అర్బన్ లోకల్ బాడీ (యూఎల్‌బీ)ల్లో 2996 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. వాటి కోసం 20,313 మంది అభ్యర్థులు 29,694 నామినేషన్లను దాఖలు చేశారు. 2026: మొత్తం నామినేషన్లలో 10,084 నామినేషన్లు స్క్రూటినీలో వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. మిగతా 19,610 నామినేషన్లు చెల్లుబాటు అయినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. నామినేషన్ల తిరస్కరణ అనంతరం 6,701 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 2996 వార్డులు, డివిజన్లలో 12,993 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2026: వార్డులు, డివిజన్లలో పోటీ చేసిన అభ్యర్థుల్లో పార్టీల బీఫామ్ ఇచ్చిన వారికి ఆయా పార్టీల గుర్తులు కేటాయించారు. 2018 నాటి ఉత్తర్వుల ప్రకారం.. స్వతంత్ర అభ్యర్థులకు ఫ్రీ సింబల్స్ కేటాయించారు. పోటీ ఉన్నచోట డ్రా పద్ధతిన ఆయా గుర్తులను కేటాయించారు. ఆ తర్వాత వెంటనే నిన్నటి నుంచే ప్రచారం మొదలు పెట్టారు. ఇంటింటి ప్రచారం కొనసాగుతున్నది. దీంతోపాటు సోషల్ మీడియా ప్రచారంతో అన్ని వేదికలు మార్మోగుతున్నాయి.

# వీధి దీపాలు వెలిగించేందుకు
# ఈ ప్రభుత్వం వద్ద డబ్బులేవు

**హైదరాబాద్, ఫిబ్రవరి 05:** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక



విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు.

## స్వీయ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యత!

- ముడిచమురు కొనుగోళ్లపై భారత్



**న్యూఢిల్లీ:** రష్యా చమురు కొనుగోళ్లను నిలిపి వేసేందుకు భారత్ అంగీకరించిందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. భారత్‌పై సుంకాలను తగ్గించామని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ ఈ అంశాన్నీ వెల్లడించారు. తమ మధ్య ట్రేడ్ డీల్ కుదిరిందని ప్రకటించిన సందర్భంలో ఈ అంశాలనూ ప్రస్తావించారు. ఈ విషయమై భారత విదేశాంగ శాఖ తొలిసారిగా స్పందించింది. ఇంధన రంగంలో ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తాము 140 కోట్ల మంది దేశ ప్రజల ప్రయోజనాలకే'దేశ ఇంధన భద్రత, చమురు కొనుగోళ్లపై భారత ప్రభుత్వం ఇప్పటికే తన వైఖరిని పలుమార్లు బహిరంగంగా స్పష్టం చేసింది. 140 కోట్ల మంది భారత ప్రజల ఇంధన భద్రతను కాపాడటానికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోంది.

## గత ప్రభుత్వాల కారణంగా భారత్ 6వ స్థానం నుంచి
# 11కు పడిపోయింది



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకు ందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రిఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు.

## బీజేపీకి ప్రజల్లో పెద్దగా మద్దతు లేదని,
## అందుకే ఆ పార్టీ జీరో




**హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల్లో పెద్దగా మద్దతు లేదని, అందుకే ఆ పార్టీని "జీరో"గా అభివర్ణించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్రానికి రావడంపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం కంటే మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ చేస్తున్న పని అని ఆరోపించారు. బీజేపీ నేతలు భక్తి, పూజల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, తాము కూడా ఆధ్యాత్మిక ఆచారాలను గౌరవిస్తామని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చని నేతలు తెలంగాణలో పర్యటించడం సరైన విధానం కాదని అన్నారు. రాష్ట్ర పరిపాలనపై మాట్లాడుతూ, స్థానిక ఇన్‌ఛార్జ్ మంత్రులకు తాము పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని చెప్పారు. కొందరు ఎమ్మెల్యేలు చేసిన పొరపాట్లను సరిదిద్దాలని ఇప్పటికే సూచించామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా తమతో కలిసి పనిచేస్తున్నారని అన్నారు. అలాగే బీఆర్ఎస్‌కు చెందిన కొన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వంతో అసోసియేట్‌గా పనిచేస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## తులం బంగారం వచ్చిన
## వారు కాంగ్రెస్‌కు ఓటెయ్యండి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 05:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. ం) సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్లా జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.'కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్టడుక్కోవడానికి మాత్రమే బీజేపీ(దీజీూ) వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు.

## దేవుడితో పెట్టుకుంటే
# తీవ్ర పరిణామాలు

**అమరావతి :** తిరుమల లడ్డూ వ్యవహారంలో కల్తీ జరుగలేదని బుకాయి స్తున్న వైసీపీ నాయకులు దేవుడితో పెట్టుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని కూటమి నాయకులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ ) బుధవారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. తిరుమల పవిత్రతను కాపడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. లడ్డూ



విషయంలో సీబీఐ పంపిన నివేదిక ఆధారంగా ఏక సభ్య కమిషన్‌ను వేసి అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారాన్నిజోడిస్తామని పేర్కొన్నారు. తప్పు చేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, బూతులు తిట్టినా భరించలా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తామని అన్నారు. వైసీపీ నాయకులకు దేవుడంటే లెక్కలేనితనమని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదని వస్తే ప్రజలను అప్రమత్తం చేస్తారని అన్నారు. అంతకుముందు పలువురు మంత్రులతో కీలక భేటీ నిర్వహించారు. లడ్డూ తయారీలో మహాపాపం చేసి ఎదురుదాడి చేస్తుంటే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి అన్యమతస్థులు డిక్లరేషన్‌పై సంతకం పెట్టిన తరువాతనే దర్శనానికి అనుమతి ఉంటుందని, వైఎస్ జగన్ డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలంటే ఎందుకు చేయరని ప్రశ్నించారు. అబ్దుల్ కలాం సంతకం పెట్టి దర్శనం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

# ప్రాచీన కళా కేంద్రం,



వరంగల్ :చండీగర్ యూనివర్సిటీ కూచిపూడి ప్రారంభిక పార్ట్ -2 లో వరంగల్ కీర్తి నగర్ చెందిన చిన్నారి దండేబోయిన సహస్ర డిస్టింక్షన్ మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచింది. ఇన్స్టిట్యూట్ గురువు పసుపులేటి సరిత శ్రీనివాస్ చిన్నారిని అభినందించారు...

# అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వం లక్ష్యం:

**- అనిల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఫిబ్రవరి 5:**
ప్రజలు నమ్మి నిర్మించిన ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉమ్మడి శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో నిధుల వరదకు శంకుస్థాపన చేశారు. గత పాలకులు నిర్వీర్యం చేసిన కాలనీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి సీనియర్ సిటిజన్స్, మహిళలు, పిల్లలకు ఉపయోగకరంగా ఉండేలా పార్క్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి మరమత్తు కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంకల్పించింది కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం.స్థానిక శాసనసభ్యుడు ఆరెకపూడి గాంధీ తో కలిసి స్థానిక ప్రజలతో సమావేశం అయ్యారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తక్షణమే



పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు సంఘాలు,కాలనీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెండేండ్ల ప్రజా ప్రభుత్వంపై తమ నమ్మకాన్ని తెలియజేశారు. ధ్వంసమైన రాజ్యాన్ని పున:నిర్మిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని స్పష్టం చేస్తూ పదికాలాల పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దేశంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో మన హైదరాబాద్ ఒకటి అని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంఎల్ఏ అరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంకి సంబంధించి ఇప్పటికే మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేసి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నదే లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం

**- 300 పింఛన్ మోదీ ప్రభుత్వానికి సిగ్గుచేటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక**

**- (ఎన్ పీ అర్ డి ఏ ఇండియా ) గిసుకొండ మండల్ అధ్యక్షులు సౌరం సంగీత్ కుమార్**

**05 ఫిబ్రవరి, 2026**
**మహతి న్యూస్ ప్రతినిధి:-**



గిసుకొండ మండల్ :కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం
300 పింఛన్ మోదీ ప్రభుత్వానికి సిగ్గుచేటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్ పీ అర్ డి ఏ ఇండియా ) గిసుకొండ మండల్ అధ్యక్షులు సౌరం సంగీత్ కుమార
నరేంద్ర మోదీ 300 రూపాయలతో ఒక పూట భోజనం కూడా రాని పరిస్థితి ఉంటే.. నెల మొత్తానికి దివ్యాంగుడికి ఇచ్చే పింఛన్ 300 ఏంటి ఇది దివ్యాంగులపై చూపిస్తున్న జాలియా లేక అవహేళన" అని ఎన్ పి ఆర్ డి ఏ ఇండియా గిసుకొండ మండల్ అధ్యక్షులు సౌరం సంగీత్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర బడ్జెట్ 2026-27పై ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2012 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 14 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 'ఇందిరా గాంధీ జాతీయ దివ్యాంగుల పింఛన్' కేవలం 300 వద్దే ఆగిపోయింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్న మోదీ ప్రభుత్వానికి, దేశంలోని కోట్లాది మంది దివ్యాంగులకు కనీసం 5,000 పింఛన్ ఇచ్చే మనసు లేదా? బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమ శాఖకు కేటాయింపులు పెంచామని చెప్పుకోవడం పచ్చి అబద్ధం. కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలు కేవలం పాత వాటికి పేర్లు మార్చినవే తప్ప, క్షేత్రస్థాయిలో దివ్యాంగుల బతుకులు మార్చేవి కావు. 'వికసిత్ భారత్' అని గొప్పలు చెప్పుకునే మీరు, దివ్యాంగులను 'అంధకార భారత్' లోకి నెట్టేస్తున్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం మాకు అందాల్సిన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నిధుల కేటాయింపులో కేంద్రం కోత విధించడం దుర్మార్గం. జనాభాలో గణనీయంగా ఉన్న దివ్యాంగులకు బడ్జెట్‌లో 1% నిధులు కూడా కేటాయించకపోవడం మీ వివక్షకు పరాకాష్ట వెంటనే కేంద్రం తన వాటా పింఛన్‌ను 5,000లకు పెంచాలి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరినీ ఏకం చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించేలా పోరాటాన్ని ఉధృతం చేస్తాం. అని హెచ్చరించారు....

# ఫిబ్రవరి.12.న అఖిలభారత జాతీయ సమ్మెను విజయవంతం చేద్దాం

**- ఎంఈఓ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ స్వప్న కి సమ్మె నోటీసు అందజేత**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం మాగనూర్.మండలం.మధ్యాహ్న భోజన కార్మికులు ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది గురువారం రోజు మాగనూరు మండలం విద్యాధికారి ఆఫీసులో స్వప్న మేడంకిసమ్మె నోటీస్ అందజేశారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని,పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని కాటన్ బట్టల యూనిఫాం ఇవ్వాలి, సామాజిక భద్రతకల్పించాలి. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి. ప్రమాద బీమా, పిఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యం కల్పించాలి.తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గ హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న లేబర్కోడ్లకు, ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మిక




వర్గం అధిక సంఖ్యలో మండల కేంద్రాలలో జరిగే సమ్మె కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.పార్లమెంటులో మంద బలంతో కార్పొరేట్ అనుకూల చట్టాలు తీసుకువస్తూ కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అధికార యంత్రాంగం, యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రమీల దేవి గౌషియబేగం సంతోషి అనిత మణెమ్మ శంకరమ్మ నర్సమ్మ పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో.108/102 అంబులెన్స్ సేవలు భేష్

**మన మహతి న్యూస్ ప్రతినిధి.**
నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్సు అత్యుత్తమంగా పనిచేస్తున్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని 108/102 అంబులెన్సను ఆకస్మికంగా తనిఖీ చేశారుఅంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించడం జరిగింది108 అంబులెన్స ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు102 అమ్మఒడి అంబులెన్సులు గర్భిణీ స్త్రీలు పరీక్షలు నిమిత్తం వాడుకోవాలని




అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర దించడానికి మరియు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను వాడుకోవాలని ఆయన పేర్కొన్నారునారాయణపేట జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్స ద్వారా ప్రజలకు మధ్య సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు
ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సునీల్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ టి భరత్ కుమార్, పైలెట్ వెంకటేష్ పాల్గొన్నారు

# రాష్ట్ర సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

**మనమహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్ : ఫిబ్రవరి.6**
అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన నీరు మన భవిష్యత్ సాగునీటి సంఘాల అధ్యక్షులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.సాగు నీటి ప్రాజెక్ట్ సంఘాల ఎగ్జిబిషన్ ను చంద్రబాబు తో కలసి కొలికపూడి పరిశీలించారు సాగునీటి సంఘాలను బలోపేతం చేసి, ప్రాజెక్టుల నిర్వహణను మెరుగుపరచడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని



కొలికపూడి అన్నారు.



# కీర్తి చరణ్ నాయక్ నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడలై ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ వనిత రవినాథ్



**కరీంనగర్ జిల్లా మహతి న్యూస్ :-**
కరీంనగర్ లక్ష్మి వాసర ఫంక్షన్ హాల్ లో నునావత్ సరోజ రామచందర్ కుమార్తె నునావత్ కీర్తి వరుడు చరణ్ నాయక్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లావుడియా పల్లవి రాజు నాయక్ పోరిక వనిత రవి నాథ్ రజిత రవీందర్ ఝాన్సీ యాకుబ్ సునీత మోహన్ బాలమణి రాజేందర్ రాజేశ్వరి విజయ్ రాధా రాజు కమల రజిని కమల భారతి స్వర్ణ సంధ్య బద్రి బుజ్జి రేణుక అరుణ రాధా అనూష చంద్రకళ భవాని కిషోర్ రాజేశ్వరి సుజాత గీత రజిత కిషన్ భాను ప్రకాష్ చిన్నారి సతీష్ అమ్ములు రవి ఈరమ్మ మనీ జాను జానకి నీలా షీలా సునీత అంజలి సాయి సోను మోను బబులు రాజు నాయక్ మొదలైన వారు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వారు..

# ప్రశాంత వాతావరణంలో మున్సిపాలిటి ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా, పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

**- ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి అక్రమ రవాణ జరగకుండా పకడ్బందీగా చెక్ పోస్ట్ ల నిర్వహణ.**
**అదనపు ఎస్పీ రఘునందన్ రావ్.**

**సంగారెడ్డి,ఫిబ్రవరి 05, మన మహతి న్యూస్ :**
వ్యాప్తంగా 11 మున్సిపాలిటీ లలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ వివరించారు. సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఎస్.హెచ్.ఓ లు ప్రతి పోలింగ్



కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ డే రోజున ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలని, ప్రహరీ గోడ లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, తాత్కాలిక ప్రహరీలను ఏర్పాటు చేసేలా చూడాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బుల, మరే ఇతరములు పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాద్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# క్రీడా పాఠశాలను సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ అశోక్

**పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**100% ఫలితాలకే కృషి చేయాలి**
**మన మహతి న్యూస్ పాల్వంచ**

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100% ఫలితాలకు కృషి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ అన్నారు. పాల్వంచ మండలం కిన్నెరసాని క్రీడ పాఠశాలను గురువారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులందరినీ పరీక్షలు సక్రమంగా రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఎస్ ఎ 2 పరీక్షల మార్కులు ఆధారంగా ఉపాధ్యాయులతో రివ్యూ నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని డిప్యూటీ డైరెక్టర్ అశోక్ సూచించారు. అనంతరం ప్రాథమిక విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశాలను విద్యార్థి చదివి అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని అన్నారు. ప్రతి




పదాలు,గుణకారాలు, భాగాహారాలు, చతుర్వేదికలు అన్ని పిల్లలు చెప్పే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు.

ఈ రివ్యూ సమావేశంలో పాఠశాల హెచ్ఎం ఎన్ చందు, ట్రబుల్ వెల్ఫేర్ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, ట్రబుల్ వెల్ఫేర్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, ఎగ్జామ్ బ్రాంచ్ ఇంచార్జ్ స్వరూప రాణి,శంకర్,ఇంగ్లీష్ బాలు, భగవాన్ దాస్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నైనిక

**హనుమకొండ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:-**



హనుమకొండ గోపాల్ పూర్ వాస్తవ్యులు లావుడియా సౌమ్య, రాజేష్ నాయక్ గారాల పట్టి నైనిక హైదరాబాదులో జరుగుతున్న జూనియర్ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించినారు. చిన్నారి నైనిక మునుముందు మరికొన్ని కరాటే పోటీలలో పాల్గొని మన బంజర జాతి ఆణిముత్యం గా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ప్రతి బంజారా బిడ్డలు ఏదో ఒక రంగంలో అభివృద్ధిలో ఉండాలని బంజారా సమాజం కోరుకుంటుంది. చిన్నారి నైనిక ను బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున వి ఎన్ నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ వారి అమ్మమ్మ( సుశీలా బాయీ) తాత( పాడియా శివరాంను తల్లిదండ్రులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భూక్యా శ్రావణ్ కుమార్, లావు డియా రాజు నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపినారు....

# క్రీడా పాఠశాలను సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ అశోక్.

**పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**100% ఫలితాలకే కృషి చేయాలి**
**మన మహతి న్యూస్ పాల్వంచ**

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100% ఫలితాలకు కృషి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ అన్నారు.

పాల్వంచ మండలం కిన్నెరసాని క్రీడ పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులందరినీ పరీక్షలు సక్రమంగా రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఎస్ ఎ 2 పరీక్షల మార్కులు ఆధారంగా ఉపాధ్యాయులతో రివ్యూ నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని డిప్యూటీ డైరెక్టర్ అశోక్ సూచించారు.అనంతరం ప్రాథమిక విద్యాభ్యాసం



బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశాలను విద్యార్థి చదివి అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని అన్నారు. ప్రతి పదాలు,గుణకారాలు, భాగాహారాలు, చతుర్వేదికలు అన్ని పిల్లలు చెప్పే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ రివ్యూ సమావేశంలో పాఠశాల స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, ట్రబుల్ వెల్ఫేర్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, ఎగ్జామ్ బ్రాంచ్ ఇంచార్జ్ స్వరూప రాణి,శంకర్,ఇంగ్లీష్ బాలు, భగవాన్ దాస్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆలయ రహదారికి స్వచ్ఛందంగా మరమ్మతులు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** ఉట్కూరు.మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శివాలయానికి ఊట్కూర్ కి వెళ్లే ప్రధాన రహదారి నుంచి భాజపా వార్డు సభ్యులు నేడుగోం రాఘవేందర్,గుడిసె రాజు తమ సొంత నిధులతో గురువారం టిప్పర్ల ద్వారా మొరం వేయించి జెసిబితో చదును చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని,ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు.సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం హర్షణీయమని సర్పంచ్ కొల్లంపల్లి ఆంజనేయులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మహేష్ గౌడ్,గుడిసె రాజప్ప,తులసి దాస్,పత్తి ఆంజనేయులు,శివ స్వాములు ఆంజనేయులు,గుంతలి కురుమప్ప,లొట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దంతెలబోర పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకల పంపిణీ

## హెచ్ ఎం మరియు ఉపాధ్యాయులను అభినందించిన సర్పంచ్ ప్రసాద్

**మన మహత్యాస్ పాల్వంచ**

దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాలలో ఎర్రబోరు గ్రామం నుంచి వచ్చే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ కార్యక్రమం హెచ్ఎం మల్లెంపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలకు దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల సహకారంతో 25 మంది విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతెలబోర గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్, ఉపసర్పంచ్ తటుకుల మల్లికార్జున్‌రావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న హెచ్ఎం వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులను అభినందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్ తదితరులు పాలొ





# జీవన ఉపాధి కొరకు ఒంటరి మహిళకు 25వేల రూపాయలతో మూడు మేకలు ఇప్పించిన సుభిక్ష అగ్రి ఫౌండేషన్



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మద్దూరు మండలం చింతల్దిన్నె గ్రామానికి చెందిన కవితమ్మకు నలుగురు పిల్లలు భర్త కొన్ని సంవత్సరాల కిందట చనిపోయాడు ప్రస్తుతం ఈమె నలుగురు పిల్లల్ని చదివిస్తూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది వీరి ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపరడానికి సుభిక్ష అగ్రి ఫౌండేషన్ వారు మూడు మేకలు తీసుకోవడానికి 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ మేకలను ఈమె నందిపాడు గ్రామానికి చెందిన మొగులప్ప దగ్గర కొనుగోలు చేసింది చింతల్ దినే కవితమ్మ మాట్లాడుతూ సుభిక్ష అగ్రీ ఫౌండేషన్ వారు నాకు మూడు మేకలు ఇప్పించారు వ్యవసాయంతో పాటు ఈ మేకలను సకుంటూ నా జీవన అభివృద్ధిని మరింత మెరుగుపరచుకుంటాను అని తెలిపారు ఇప్పటిదాకా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అర్హత ఉన్న ఎన్నో మహిళా రైతు కుటుంబాలకు సుభిక్ష అగ్రీ ఫౌండేషన్ వారు చేశారు

# విలువిద్య కోచ్ నియామకాల కొరకు ఇంటర్వ్యూలు పూర్తి

భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఎఎస్ ఆదేశానుసారం,పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో గురువారం విలువిద్య (ఆర్చరీ) కోచ్ (1పోస్ట్ ) నియామకల కొరకు ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ నియామకాలు కొరకు జాతీయస్థాయిలో విలువిద్యలో ఆటలాడిన నలుగురు అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా మౌఖిక ఇంటర్వ్యూ మరియు విలువిద్య వివిధ ప్రత్యక్ష పరీక్ష నిర్వహించారు. వివిధ అంశాల నుండి విలువిద్యకు సంబంధించిన ప్రశ్నలను సంధించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ అశోక్ నియామకాలకు వచ్చిన అభ్యర్థులను మౌఖికంగా పరీక్షించారు. అదేవిధంగా స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, కమిటీ ఆధ్వర్యంలో కూడా పరీక్షించారు. ఈ నియమకాల ఫలితాలు ప్రాజెక్టు అధికారి వెల్లడిస్తారని తెలిపారు. ఈ నియామకాల ప్రక్రియలో గిరిజన సంక్షేమ శాఖ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, భద్రాది జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ మెంబర్ పి.శంకరయ్య, హెచ్ ఎం యన్ .చంద్, పి డి లు బాల సుబ్రహ్మణ్యం, పద్దం రాంబాబు,పిఈటి అంజయ్య, మారప్ప, క్రీడా పాఠశాల కోచ్ లు ప్రసాద్, సంజిత్ మండల్ తదితరులు పాల్గొన్నారు..



# మాగనూరు మండలానికి నూతన ఎంఈఓ గణేష్ సింగ్

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.మాగనూరు మండల నూతన మండల విద్యాధికారిగా గుడేబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు చేతుల మీదుగా ఆదేశపత్రాలను అందుకున్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, సమర్థ పర్యవేక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని గణేష్ సింగ్ తెలిపారు. నూతన ఎంఈఓకు స్థానిక ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## తిరువూరు పట్టణంలో ఫుట్ పాతులపై ఆక్రమణలు తొలగింపు-స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం



**మనమహతి ప్రతినిధి : భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.6**
తిరువూరు పట్టణంలో ఫుట్పాత్ లపై ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టిన మున్సిపల్, పోలీస్ శాఖ. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి మాట్లాడుతూ. దీర్ఘకాలంగా ఆక్రమణల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు. పోలీస్,మున్సిపల్ శాఖలు సంయుక్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం. దుకాణ సముదాయాల బోర్డులు,చొచ్చుకొచ్చిన ఆక్రమణలు తొలగించాలని షాపు యజమానులకు ఆదేశం ఫుట్పాత్ లపై వ్యాపారాలు కారణంగా రోడ్డుపై నడుస్తూ పలువురికి ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయని. పూర్తిస్థాయిలో ఆక్రమణల తొలగింపుతోనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పడుతుందని సబ్ ఇన్స్పెక్టర్ చేతకాలని వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆర్ నాగమల్లేశ్వరరావు,ఎస్సైలు సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## రౌడీ షీటర్-బ్లాక్ మెయిలర్-హనీ ట్రాపర్ కు - పిడి యాక్ట్ - గ్రామ బహిష్కరణ విధించాలంటున్న స్థానికులు


**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.6**



ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్నం తంగేళ్ల బీడుకు చెందిన రౌడీ షీటర్' బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్,కనపర్తి రేణుక అనే ఈమె గతములో అదే తంగిళ్ళ బీడులో ఆమె గృహంలో వ్యభిచారం నడుపుతూ అనేకులను ఫోన్లో ట్యాప్ చేస్తూ బ్లాక్ మెయిల్ తో అమ్మాయిల ఫోటోలు వేరవేసి మగ విటులను ఇంటికి పిలిపించుకొని బ్లాక్ మెయిలింగ్ పద్ధతిలో ఒక టీమును ఏర్పరచుకొని నకిలీ పోలీసులను నకిలీ విలేకరులను ఏర్పరచుకొని. ఆ టీం తో తిరువూరు నియోజవర్గంలోనే కాకుండా పలు ప్రాంతాల నుండి వచ్చిన వితల వద్ద నుండి నిర్ధాక్షణంగా కొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ లక్షలు వసూలు చేసిన నేపథ్యంలో తిరువూరు పోలీస్ ఈ మధ్యకాలంలో కూడా రికవర్ చేసినటువంటి సందర్భాలు లేకపోలేదని ప్రజలు వాపోతున్నారు. ఆ నేపథ్యంలోనే గతంలో ఒక గవర్నమెంట్ ఉద్యోగస్తులు కూడా అదే విధంగా కొంతమందిని నిర్ధాక్షణంగా ఇంటికి పిలిచి చంపినటువంటి సందర్భాలు ఉన్నాయని అదేమని ప్రశ్నిస్తే మిమ్మల్ని కూడా ఇలాగే చేస్తాను మీకు ఇదే గతి పడుతుందని భయభ్రాంతులకు గురిచేస్తూ ఉంది మేము ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఎన్నాళ్ళు ఉన్నామని మాకు సహకరించే వారు ఉంటే మేము తప్పనిసరిగా సాక్షాలు చెబుతాము ఆమెను. ఈ ఏరియాలో లేకుండా గ్రామ బహిష్కరణ చేసి పీడీ యాక్ట్ విధించాలని తంగళ్ళ బీడు ప్రజలు కోరుతున్నారు. మరిన్ని వాస్తవాలతో మరో సంచికల

## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

**- మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 20,21 వార్డుల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 05, మన మహతి న్యూస్:**
ఈ సందర్భంగా పట్టణ రజక సంఘం అధ్యక్షులు శివరాజ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అలవి కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని విమర్శించారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్తల్ మండల కేంద్రంలో జోరుగా బిఆర్ఎస్ పార్టీ. ఇంటింటి. ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.



**మహా మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్. నియోజకవర్గం. మున్సిపల్ ఎన్నికల్లో సందర్భంగా మఖ్తల్ మున్సిపాలిటీ 11వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అస్గర్ అలీ కి మద్దతుగా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అస్గర్ హాలి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న మఖ్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ ,బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# 37వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.

**స్వతంత్ర అభ్యర్థి ఠాకూర్ రమేష్ సింగ్ -- ప్రజలతోనే అభివృద్ధి లక్ష్యం.**








**సంగారెడ్డి, ఫిబ్రవరి 05,మన మహతి న్యూస్:**
**సంగారెడ్డి ప్రయత్నం న్యూస్.** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఠాకూర్ రమేష్ సింగ్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం చెందిన ఫుట్‌బాల్ గుర్తే ఈసారి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకుని ఆయన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఠాకూర్ రమేష్ సింగ్ మాట్లాడుతూ, ఫుట్‌బాల్ గుర్తు కనిపించగానే ప్రజల్లో నమ్మకం గుర్తుకొస్తుందన్నారు. ఫుట్‌బాల్ శక్తి, చురుకుదనం, జట్టు భావనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. 37వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే శక్తి తనకు ఉందని, ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూసిన అనుభవంతోనే ఎన్నికల



బరిలోకి దిగినట్లు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై, వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# 12వార్డులో బీజేపీ ప్రచారానికి జోష్

**సాహితీ రాము కు లభిస్తున్న ప్రజా ఆదరణ.**
**గడపగడపకు బీజేపీ ప్రచారం.**





**సంగారెడ్డి,ఫిబ్రవరి 05,మన మహతి న్యూస్:**
సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి రాము సాహితీకి వార్డు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. రాము సాహితీకి మద్దతుగా సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, 12వ వార్డులో గత కొన్నేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు గతంలో వార్డు అభివృద్ధిపై నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ప్రస్తుతం వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే సాధ్యమవుతున్నాయని తెలిపారు.
12వ వార్డు ప్రజలు రాము సాహితీని కౌన్సిలర్‌గా గెలిపిస్తే, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ నిధులను వినియోగించి వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాము సాహితీకి తమ మద్దతు తెలిపారు.



# కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు క్రీడా ప్రతిభ

**మన మహతి న్యూస్ కొత్తగూడెం** వహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్, హైదరాబాద్‌లో ఈ నెల 2, 3 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్, కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో అగ్రస్థానాలు సాధించారు. బాలుర బ్యాడ్మింటన్ డబుల్స్‌లో మొదటి స్థానం, బాలుర టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో మొదటి స్థానం, బాలుర టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో మొదటి స్థానం, బాలుర డిస్క్ త్రోలో మొదటి స్థానం, బాలికల టేబుల్ టెన్నిస్‌లో మూడవ స్థానం, బాలుర 4ఐ400 మీటర్ల పరుగు పోటీలో మూడవ స్థానం సాధించారు. మొత్తం బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. విజేత విద్యార్థులను ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, విద్యుత్ విభాగాధిపతి తారాసింగ్, శారీరక విద్యాధికారి కృష్ణారావు , అధ్యాపకులు స్వప్న, కృష్ణ, ధరణి, సిబ్బంది సందీప్, కౌసల్య తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



మన మహతి న్యూస్

శుక్రవారం,
ఫిబ్రవరి 06, 2026

manamahatinews.com

# దేవుడు ఆదేశించిండు.. నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చిన.

**- సదాశివపేటలో నిమ్మ సోడా అమ్మే మహిళతో చెప్పిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 05,మన మహతి న్యూస్:**
ఎవరైనా కష్టంలో ఉన్నారంటే తక్షణమే స్పందించి సాయం చేసే గుణం నాది అని తన తల్లిదండ్రులు అట్లాంటి పుట్టుకను ఇచ్చారని జగ్గారెడ్డి వివరించారు. తానిస్తున్న రూ.లక్షతో సోడా మెషిన్ తెచ్చుకొని వ్యాపారం బాగా నడిపించుకోవాలని చెప్పిన జగ్గారెడ్డి. సదాశివపేట ఆ దేవుడు ఆదేశించాడు. నేను ఇట్లా కారు దిగి నడుచుకుంటూ వచ్చిన. ఈరోజు నాతో నీకు సాయం జరగాలని రాసిపెట్టింది. నాకు కూడా అందరిని ఎట్లున్నారని అడిగే అలవాటు ఉంది. ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే వెంటనే సాయం చేస్తుంటా. నా తల్లిదండ్రులు నాకు ఇట్లాంటి పుట్టుకనిచ్చారు. ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకొని సోడా మిషన్ కొనుక్కో. వ్యాపారం మంచిగా చేసుకో" అంటూ సదాశివపేటలోని నిమ్మ సోడా అమ్మే మహిళతో జగ్గారెడ్డి అన్న మాటలు ఇవి. సోడా తాగి..రూ.లక్ష సాయం చేసిన జగ్గారెడ్డి!టీపీసీసీ వర్కింగ్ ప్రెడెంట్ జగ్గారెడ్డి గురువారం సదాశివపేట పట్టణంలో పర్యటించారు.ఆయన కారు దిగి వెళ్తుండగా నిమ్మ సోడా అమ్మే బండి కనిపించింది. ఆయన అక్కడ ఆగారు. నిమ్మకాయ సోడా తాగుతూ ఆ బండిని నడుపుతున్న మహిళతో ముచ్చటించారు. "ఏమ్మా ఎట్లా ఉంది వ్యాపారం.. మంచిగా జరుగుతోందా" అని అడిగారు. " కొత్త మెషిన్ కొనుక్కుంటే సోడాల గిరాకీ ఎక్కువవుతుంది. ఇప్పుడు చేస్తున్న వ్యాపారంలో ఏమీ మిగలడం లేదు. మీరు ఏదైనా సాయం చేస్తే బండి మంచిగా నడుపుకుంటాం" అంటూ ఆ మహిళ చెప్పింది. "ఎన్ని డబ్బులు ఇస్తే సోడా మిషన్ వస్తుంది? మీరు మంచిగా బతకగలుగుతారు? " అని జగ్గారెడ్డి అడిగారు. "లక్ష రూపాయలు పెడితే కొత్త మిషన్ వస్తుంది. ఈ ఎండాకాలంలో రోజుకు మూడు వేల రూపాయల దాకా వ్యాపారం అవుతుంది. మీరు సాయం చేస్తే మంచిగా బతుకుతం" అంటూ ఆ మహిళ బదులిచ్చింది. వెంటనే జేబులోంచి లక్ష రూపాయలు తీసిన జగ్గారెడ్డి.. " ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకో.. ఎండాకాలం వచ్చేలోగా సోడాల మిషన్ కొనుక్కో. రోజుకు మూడు వేలు సంపాదించు" అంటూ ఆమెకు లక్ష రూపాయలు అందించారు. అప్పటికప్పుడే లక్ష రూపాయలు ఇస్తాడని ఊహించని ఆ మహిళ.. "అయ్యో సార్..



ఇప్పుడే ఇచ్చేస్తున్నారా" అంటూ సంతోషపడ్డది. జగ్గారెడ్డికి నమస్కరించింది. ఈ లక్ష రూపాయలతో మీరు బాగుపడాలి మంచిగా వ్యాపారం జరగాలి అంటూ చెప్పి జగ్గారెడ్డి అక్కడి నుంచి ముందుకు "దేవుడు ఆదేశించాడు.. నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చాను. సోడా అమ్మే నీకు లక్ష సాయం జరగాలని రాసి పెట్టి ఉంది. అందరికీ సాయం చేసే పుట్టుకను నా తల్లిదండ్రులు నాకు ఇచ్చారు" అనే మాటలు ఈ సందర్భంగా జగ్గారెడ్డి నోటి నుంచి వచ్చాయి.-

# గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 15వ ఆర్థిక సంఘం(నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి.. కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది.నిధుల కొరతతో ఇబ్బంది



పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు(సర్పంచ్‌లు) ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.

# ఫర్టిలైజర్ యాప్‌లో యూరియా ఇలా బుక్ చేసుకోండి

**హైదరాబాద్:** ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే రైతులకు ప్రధానంగా వచ్చేది యూరియా సమస్య. గత కొన్ని సంవత్సరాలుగా యూరియా కోసం రైతులు పడిన అవస్థలు వర్ణనాతీతం. తెల్లవారుజామునే దుకాణాల వద్ద బారులు తీరడం, గంటల తరబడి ఎదురు చూడటం, చివరకు యూరియా దొరకక నిరాశగా ఇంటికి తిరిగి వెళ్లడం వంటి పరిస్థితులు రైతులను తీవ్రంగా వేధించాయి. ఈ నేపథ్యంలో ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు సులభంగా యూరియా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో 'ఫర్టిలైజర్ యాప్'ను ప్రవేశపెట్టింది.ఎక్కడ ఉన్నా యూరియా బుకింగ్ సౌకర్యం : ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎక్కడ ఉన్నా సరే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. గ్రామాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న రైతులు కూడా తమ మొబైల్ ఫోన్ ద్వారానే బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతుల కోసం సాధారణ ఫోన్‌కు వచ్చే ఎస్ఎంఎస్ విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనివల్ల ప్రతి రైతుకూ సమాన అవకాశం లభిస్తోంది.రిజిస్ట్రేషన్ విధానం చాలా సులువు : యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ



వివరాలతో లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్‌ను, భూమిలేని లేదా కౌలు రైతులు ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు చేసుకోవచ్చు. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు. ఈ ప్రక్రియ చాలా సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదుభూమి ఉన్న జిల్లాలోనే బుకింగ్ తప్పనిసరి : ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియా తీసుకున్న రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం 15 రోజులు తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న తర్వాత 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు జాబితా నుంచి తొలగించబడుతుంది. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.మొబైల్ నంబర్ మారితే ఏఈఓల సహాయం : కొంతమంది రైతులు ఫోన్ నంబర్ మారిన సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) వద్దకు వెళ్లి వివరాలు మార్చుకోవాలి. గ్రామాల్లో ఏఈఓలు ఇంటింటికి వెళ్లి రైతులకు ఫర్టిలైజర్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా ఉపయోగించగలుగుతున్నారు.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం ఉమెన్స్ హాస్టల్లో చెలరేగిన మంటలు

**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ



వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.షార్ట్ సర్క్యూట్ వల్ల.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.రంగంలోకి అగ్నిమాపక, హైడ్రా సిబ్బంది. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా( బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

# గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట - సింగిల్ జడ్జి తీర్పు రద్దు

**హైదరాబాద్,** గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. నియా మకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్‌మూల్యాంకనం చేయాలని గత ంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగా లకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభు త్వం నియామక పత్రాలను అందజేసింది.ఇవీ కేసు పూర్వపరాలు : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేష న్‌ను జారీ చేసింది.




2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్‌తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది.అయితే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, ఎగ్జామ్ సెంటర్ల కేటాయి ంపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగి ందంటూ పలువురు అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ చేపట్టి తీర్పును వెలువరించారు. ఆన్సర్ పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివ ల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిం దని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకో ర్టులో వాదనలు వినిపించారు. సబ్జెక్ట్ నిపుణు లతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు.

# న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా లో పాల్గొన్న పిఆర్టియు నాయకులు




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో నిర్వహించిన టెట్ ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా అసోసియేట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి. నర్సయ్య, చింతపల్లి ప్రభాకర్, భూక్య భాస్కరరావు, తేజావత్ రవీందర్ పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# నాలుగు వారాల్లో టీజీ డీజీపీ నియామకం పూర్తిచేయండి.యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆర్డర్

**హైదరాబాద్ :** నాలుగు వారాల్లోగా తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ నియామకం పూర్తిచేయాలని యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. డీజీపీ నియామకానికి యూపీఎస్సీ అత్యవసరంగా సిఫార్సులు చేయాల్సిందేనని ఆదేశించింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ (ఇంటర్-సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి యూపీఎస్సీకి అదనంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపింది.తెలంగాణ ఒక్కటే కాదని, ప్రకాష్ సింగ్ తీర్పును పట్టించుకోకుండా డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. రెగ్యులర్ డీజీపీ స్థానంలో



యాక్టింగ్ లేదా అడ్హాక్ డీజీపీలను నియమించే విధానం పెరిగిందని, దాంతో ఆలస్యంవల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యూపీఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపిందిరాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాష్ సింగ్ కేసులో యూపీఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంత మేరకు సవరించింది.

# లక్ష్మీదేవిపల్లి ఎం ఆర్ ఓ ను కలిసిన సర్పంచ్ లావుడ్య పూర్ణ

**- దశాబ్ద కాలంగా కొనసాగుతున్న భూ సమస్యలను పరిష్కరించాలి**



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి ఎమ్మార్వో శిరీషను సర్పంచ్ లావుడ్య పూర్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. రేగళ్ల రెవెన్యూ పరిధిలో దశాబ్ద కాలంగా కొనసాగుతున్న భూ సమస్యలను వివరించి, పట్టా హక్కులు లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతిపత్రం సమర్పించారు. రైతులకు చట్టబద్ధమైన పట్టాలు మంజూరు చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై ఎమ్మార్వో శిరీష స్పందిస్తూ రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాంకుడోత్ సురేష్, నునావత్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు అజ్ఞానులకు జ్ఞానం పెరగదు రేవంత్‌రెడ్డే ఎగ్జాంపుల్

**హైదరాబాద్ :** పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడు తున్నాడని విమర్శించారు.రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వల్లెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా




పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోప ణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో దీ=వా కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శిం చారు.'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రు. మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచింద్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న దీ=వా పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం' అని ధీమా వ్యక్తంచేశారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com